చదువు
10
e-mail: edc@eenadu.in
హైదరాబాద్
ఈనాడు
గురువారం ఫిబ్రవరి 1, 2024

కొత్త సంవత్సరంలో ఓ నెల గడిచిపోయింది. ఈ ఏడాది 'ఇలా చేయాలి, అలా చేయకూడదు' అనుకుంటూ ఎన్నో తీర్మానాలు చేసుకునే ఉంటారు కదా... కొందరు ఎంతో శ్రద్ధగా వాటిని అమలు చేయడానికి ప్రయత్నిస్తుంటారు. మరికొందరేమో ఇదంతా తమ వల్ల అవుతుందా, కాదా అని సందేహిస్తుంటారు. అలాంటివారిలో మీరూ ఉన్నారా?

సందేహిస్తారా.. సాధిస్తారా?!

తెల్లవారుజామునే నిద్ర లేవాలనే తీర్మానాన్ని సాధారణంగా ఎంతోమంది విద్యార్థులు పెట్టుకునే ఉంటారు. 'అసలే చలి కాలం. ఆపై పొద్దున్నే నిద్ర లేవడం.. ఇది మన వల్ల అయ్యేపని కాదులే'నని వదిలిపెట్టేయడానికి ఇప్పటికే కొంతమంది సిద్ధంగానూ ఉండి ఉండొచ్చు. ఇలాంటప్పుడే.. బద్ధకంతో ఆలస్యంగా నిద్ర లేవడం వల్ల ఎదురయ్యే ప్రతికూల పరిస్థితుల గురించి ఒక్కసారి ఆలోచించాలి. ఇంటికి చాలా దూరంగా ఉండే కాలేజీకి సమయానికి చేరుకోవడానికి పరుగులు పెట్టాలి. కిక్కిరిసిన బస్సుల్లో ఫుట్‌బోర్డ్ మీద వేలాడుతూ కాలేజీకి చేరుకోవాలి. లేదా గాలితో పోటీపడుతూ బైక్ నడుపుతూ వెళ్లాలి. ఈ క్రమంలో ప్రమాదాల బారిన పడే అవకాశమూ లేకపోలేదు. ఇన్ని అనర్థాలకు మూలం..బద్ధకం వల్ల ఆలస్యంగా నిద్ర లేవడమే కదా? కాబట్టి దాన్ని వదిలిపెట్టి తీర్మానించుకున్నట్టుగానే ప్రభాత వేళ ముందుగా నిద్ర లేవడానికి అన్నివిధాలా ప్రయత్నించాలి.

● ఇన్‌స్టాలోనో, ఎక్స్‌లోనో స్నేహితులు పెట్టిన సూర్యోదయం ఫొటోలను చూసి సంతోషంగా ఎన్నోసార్లు లైక్‌లు కొట్టివుంటారు. వాటిని ఇతరులకూ పంపించేవుంటారు కదా! అలాకాకుండా మీరు స్వయంగా ఉషోదయాన్ని చూసి ఆస్వాదించడానికి ప్రయత్నించండి. మంచు తెరలను తొలగించుకుని ఉదయించే భానుడిని చూడ్డానికి రెండు కళ్లూ సరిపోవు. ఆ సుందర దృశ్యాన్ని చూసిన ఆనందంలో రోజువారీ పనులను ఉల్లాసంగా, ఉత్సాహంగా పూర్తిచేయగలుగుతారు.

● ఇలా వేకువనే లేచి.. సంతోషంగా ఉన్న సమయంలోనే అర్థం కాకుండా.. కష్టంగా అనిపించే పాఠాలను చదువుకోవచ్చు. ప్రశాంతమైన వాతావరణంలో చదవడం వల్ల అప్పటివరకూ ఇబ్బందిపెట్టిన అంశం కాస్తా చక్కగా అర్థమవుతుంది. ఏమైనా సందేహాలు ఉంటే నోట్సు రాసుకోవాలి. తర్వాత అధ్యాపకులనో, ఆ సబ్జెక్టు బాగా తెలిసిన స్నేహితులనో అడిగి వాటిని నివృత్తి చేసుకోవచ్చు.

అనుమానం వద్దు

బద్ధకం తర్వాత తీర్మానాల అమలుకు మరో బద్ధ శత్రువు.. అనుమానం. ఎంతో ఉత్సాహంగా ప్రయత్నాలను మొదలుపెట్టినప్పటికీ మరోపక్క 'ఇవన్నీ మనవల్ల ఎక్కడ అవుతాయ'నే సందేహం పీడిస్తుంటుంది. ఆ తర్వాత అదే పెరిగి పెద్దదై సంకల్పం నుంచి మిమ్మల్ని దూరం చేస్తుంది కూడా. 'ఎప్పటినుంచో అనుకున్నా కానివి ఇప్పుడు మాత్రం ఏం అవుతాయిలే' అని నిట్టూర్చేలానూ చేస్తుంది. కాబట్టి చేయలేనేమో, కాదేమో.. అనే అనుమానాలను వదిలేసి.. చేయగలమనే నమ్మకంతోనే కొత్త పనులను మొదలుపెట్టాలి. ముందుగా మిమ్మల్ని మీరు గట్టిగా నమ్మితేనే ఆచరించడానికి దృఢంగా ప్రయత్నించగలుగుతారు.

● ఉదాహరణకు కొన్ని సబ్జెకులు అంత ఆసక్తిగా లేకపోవచ్చు. కిందటి సంవత్సరం వాటిల్లో తక్కువ మార్కులూ వచ్చి ఉండొచ్చు. ఈ ఏడాది కూడా పరిస్థితిలో మార్పు ఉండదనే నిర్ణయానికి వచ్చేయకూడదు. ఆ సబ్జెక్టులు నిజంగానే అంత కష్టంగా ఉంటే ఎవరికీ ఒంటబట్టవు కదా. ఆ సబ్జెక్టుల్లోనే మీ స్నేహితులకు మంచి మార్కులూ వచ్చి ఉండొచ్చు. అంటే లోపం మీ ఆలోచనా విధానంలోనే ఉంది. ఆ సబ్జెక్టులు మీకు ఎప్పటికీ అర్థం కావనే ఆలోచనను పక్కన పెట్టేయాలి. వాటిలో వచ్చే సందేహాలను ఎప్పటికప్పుడు తీర్చుకోవాలి. ముఖ్యమైన పాయింట్లను నోట్సు రాసుకుని, సమయం దొరికినప్పుడల్లా పునశ్చరణ చేసుకోవాలి. పాత ప్రశ్నపత్రాల్లోని ముఖ్యమైన ప్రశ్నలకు సమాధానాలు చదవడం సాధన చేయాలి. ఇలాచేస్తే వాటిల్లోనూ ఎక్కువ మార్కులు సంపాదించే అవకాశం ఉంటుంది.

ప్రతికూల ఆలోచనలు

ఒక పని చేయాలి అని మీరు సంకల్పించుకోగానే.. 'నువ్వు చేయలేవేమో.. నీ వల్ల కాదేమో' అనే మాటలు మీకు వినిపించవచ్చు. అంటే.. అంతర్వాణి (ఇన్నర్ వాయిస్) ప్రతికూల ఆలోచనలతో మిమ్మల్ని ఎప్పుడూ నిరుత్సాహపరుస్తూనే ఉంటుంది. దాన్ని అధిగమించి సానుకూల ఆలోచనలు చేస్తూ ముందుకు వెళితేనే లక్ష్యాన్ని సాధించగలుగుతారు.

● పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి గత ఏడాది బాగానే కష్టపడ్డారు. అయినా అనుకున్న ఫలితాన్ని పొందలేకపోయారు. ఇక ఈ ఏడాది కూడా అదే కొనసాగుతుందనే అనుమానం పెట్టుకోకూడదు. లోపం గ్రహించి సవరించుకోవడానికి కృషిచేయాలి. ఈ విషయంలో సీనియర్ల, అధ్యాపకుల సూచనలు కూడా తీసుకోవచ్చు. ముఖ్యంగా పదేపదే వచ్చే ప్రతికూల ఆలోచనలతో నిరుత్సాహం కలగకుండా జాగ్రత్తపడాలి. మనం చేసే ఏ పనికైనా పునాది.. మన ఆలోచనలే. అవి ప్రతికూలంగా ఉంటే.. పునాది బలహీనపడుతుంది. దానిపైన ఎంత పెద్ద ఆశల సౌధాన్ని నిర్మించినా అది ఏదో ఒకరోజు కూలిపోకతప్పదు.

● తీర్మానాల అమలుకు అవసరమైన స్ఫూర్తిని నింపుకోవాలి. ప్రణాళిక వేసుకోవడంతో పాటు దాన్ని కచ్చితంగా అమలుచేసేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే మీరు చేసుకున్న తీర్మానాల గురించి స్నేహితులకు ఒకమాట చెప్పి.. వారి సలహాలూ తీసుకోవచ్చు. అనుకూలంగా ఉన్నవాటిని ఎంచుకుని ఆచరించవచ్చు కూడా.

స్వీయ ప్రేరణ...

తీర్మానాల అమలుకు అవసరమైన ప్రేరణ కోసం పూర్తిగా ఇతరుల మీదే ఆధారపడకూడదు. మీ బలాలూ, బలహీనతలు గురించి మీకే బాగా తెలుస్తుంది. కాబట్టి అందుకు అనుగుణంగా అవసరమైన సానుకూల సూచనలను ఇచ్చుకోవడం ద్వారా స్ఫూర్తిని పొందొచ్చు. లేదా మరోవిధంగానూ ప్రయత్నించవచ్చు. ప్రముఖులు చెప్పిన స్ఫూర్తిదాయకమైన కొటేషన్లూ ఇందుకు ఉపయోగపడతాయి. వాటిని కంటికి కనిపించేలా పెట్టుకోవచ్చు. లేదా స్ఫూర్తిని నింపే వీడియోలు చూడటం వల్ల కూడా ప్రయోజనం పొందొచ్చు. ప్రముఖుల జీవిత చరిత్రలు చదివినా ఎంతో ఉపయోగం. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకుని, ఓటములను తట్టుకుని వారు సాధించిన విజయాలు ఎంతోమందికి ప్రేరణ కలిగిస్తాయి. క్రికెట్ బాల్ కొనుక్కోవడానికి డబ్బుల్లేని కుటుంబం నుంచి వచ్చి.. అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన ఆటగాళ్లూ ఉన్నారు. రాత్రులు పానీపూరీ అమ్ముతూ పగలు క్రికెట్ సాధన చేసిన క్రీడాకారులూ ఉన్నారు. తరచి చూస్తే వీరందరి జీవితాలూ స్ఫూర్తి పాఠాలే.

చివరగా ఒక్క విషయాన్ని గుర్తుంచుకోవాలి. గమ్యాన్ని చేరుకోవాలనే ఆతృతలో దాని సాధన కోసం చేసే ప్రయాణాన్ని చాలామంది పట్టించుకోరు. వారి ఆలోచనలన్నీ అంతిమ ఫలితం చుట్టూనే తిరుగుతుంటాయి. ముందుగా లక్ష్య సాధన దిశగా చేసే ప్రయాణాన్ని ఆస్వాదించగలగాలి. అలాంటప్పుడు చేసే ప్రయత్నాలన్నీ అతి కష్టంగా, శిక్షలా అనిపించవు.

● ఎక్కువ మార్కులు సాధించడం అనేది విద్యార్థుల అంతిమ ఫలితం. పరీక్ష అనేది వాటిని సంపాదించడానికి అవసరమైన ప్రయాణం లాంటిది. దీన్ని ఆస్వాదించగలిగితే అనుకున్న మార్కులు సంపాదించడం కష్టం కాదు. అలాకాకుండా పరీక్ష అంటేనే భయపడి.. విపరీతమైన ఒత్తిడికి గురైతే ఫలితాలూ తారుమారయ్యే ప్రమాదం ఉంటుంది.

● ఉద్యోగార్థులనే ఉదాహరణగా తీసుకుంటే.. విజయం సాధిస్తారనే ఉద్దేశంతోనే ఇంటర్వ్యూకు హాజరవుతారు. దాంట్లో ఫలితం ప్రతికూలంగా వచ్చిందని ఆ తర్వాత ముఖాముఖికి హాజరుకావడం మానేయలేరు కదా. ఈ ప్రక్రియను ఆస్వాదించగలిగితే మరోసారి ఎంపికయ్యే అవకాశమూ ఉంటుంది. సానుకూల ఫలితాలు రావాలని ప్రయత్నించినప్పుడు.. దాని కోసం చేసే ప్రయాణమూ సంతోషంగానే సాగాలి.

ఇంజినీరింగ్‌తోపాటు వైవిధ్యమైన ఇతర కోర్సులను ఐఐటీ ఖరగ్‌పూర్ ఎన్నో ఏళ్ల నుంచీ నడుపుతోంది. ఈ సంస్థ అందించే మాస్టర్ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (ఎంహెచ్ఆర్ఎం), మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ) వాటిలో ముఖ్యమైనవిగా గుర్తింపు పొందాయి. ఇటీవల ఆ కోర్సుల్లో ప్రవేశాలకు ప్రకటన వెలువడింది. క్యాట్-2023 స్కోరు, ఇంటర్వ్యూలతో అవకాశం కల్పిస్తారు. వీటిని పూర్తిచేసుకున్నవారు ప్రాంగణ నియామకాల్లో ఆకర్షణీయ వేతనాలతో బహుళ జాతి సంస్థల్లో మేటి ఉద్యోగాలు సొంతం చేసుకుంటున్నారు!

ఐఐటీ ఖరగ్‌పూర్‌లో మేటి కోర్సులు

బిజినెస్ అనలిటిక్స్, మాస్టర్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎంఎంఎస్‌టీ), ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం, ఎంహెచ్ఆర్ఎం, ఎంబీఏ.. కోర్సులు ఐఐటీ ఖరగ్‌పూర్‌లో చదువుకునే అవకాశం ఉంది. వీటిలో పలు కోర్సుల్లోకి యూజీలో ఇంజినీరింగ్ లేదా సాంకేతిక విద్య అభ్యసించినవారిని తీసుకుంటున్నారు. ఇక్కడ ఎంహెచ్ఆర్ఎం, ఎంబీఏ కోర్సులు పూర్తిచేసుకున్న వారు ఇంజినీరింగ్ సంస్థల్లో మేనేజ్‌మెంట్ అవకాశాలు దక్కించుకోవచ్చు.

ఎంబీఏ, ఎంహెచ్ఆర్ఎం ప్రవేశాలకు ప్రకటన

ఎంహెచ్ఆర్ఎం

మాస్టర్ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (ఎంహెచ్ఆర్ఎం) కోర్సును ఖరగ్‌పూర్ ఐఐటీ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ అందిస్తోంది. ఇంజినీరింగ్, టెక్నాలజీ సంస్థలకు అవసరమయ్యే మానవ వనరుల నిపుణులను అందించే లక్ష్యంతో దీన్ని రూపొందించారు. కోర్సు వ్యవధి రెండేళ్లు. మొత్తం 4 సెమిస్టర్లు. ఇందులో చేరినవారు ప్రముఖ సంస్థల్లో మానవ వనరుల విభాగం (హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్)లో ఉన్నత అవకాశాలు సొంతం చేసుకోవచ్చు.

అర్హత: నాలుగేళ్ల బ్యాచిరల్ డిగ్రీ లేదా ఏదైనా పీజీలో జనరల్, ఓబీసీ అభ్యర్థులు 60 శాతం; ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. ప్రస్తుతం యూజీ చివరి ఏడాది కోర్సులు చదువుతున్నవారూ అర్హులే. క్యాట్ 2023 స్కోరు తప్పనిసరి. జనరల్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 80, ఓబీసీ-ఎన్‌సీఎల్ 72, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు 53.33 పర్సంటైల్ క్యాట్ స్కోర్ కటాఫ్‌గా నిర్ణయించారు. అకడమిక్ నేపథ్యం, క్యాట్ స్కోరులతో షార్ట్‌లిస్టు చేసిన అభ్యర్థులకు పర్సనల్ ఇంటర్వ్యూ నిర్వహించి కోర్సులోకి తీసుకుంటారు. మొత్తం 60 సీట్లు ఉన్నాయి.

గత ఏడాది ఈ కోర్సు పూర్తిచేసుకున్నవారికి రూ.23 లక్షల గరిష్ఠ వార్షిక వేతనంతో సంస్థలు తీసుకున్నాయి. సగటు వేతనం రూ.15.40 లక్షలు పొందారు. ఇంటర్న్‌షిప్‌లో భాగంగా సంస్థలు వీరికి స్టైపెండ్ అందిస్తున్నాయి. గరిష్ఠ స్టైపెండ్ రూ.2.40 లక్షలు కాగా సగటు స్టైపెండ్ రూ.1.26 లక్షలు. ట్యూషన్ ఫీజు రూ.5 లక్షలు. దీనికి వసతి, భోజనం, ఇతర ఖర్చులు అదనం. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఫిబ్రవరి 25
ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు: మార్చిలో.
ఫలితాల ప్రకటన: ఏప్రిల్ 25 నుంచి మే 5లోగా.

ఎంబీపీ

అర్హత: ఇంజినీరింగ్/ టెక్నాలజీ/ ఫార్మసీలో నాలుగేళ్ల బ్యాచిలర్ డిగ్రీ లేదా సైన్స్/ఎకనామిక్స్/ కామర్స్‌లో మాస్టర్ డిగ్రీతో పాటు యూజీలో మ్యాథ్స్/ స్టాటిస్టిక్స్ చదివివుండాలి. ఏ విద్యార్హతతో దరఖాస్తు చేసుకున్నప్పటికీ 60 శాతం మార్కులు లేదా 6.5 సీజీపీఏ తప్పనిసరి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులైతే 55 శాతం మార్కులు లేదా 6 సీజీపీఏ అవసరం. ప్రస్తుతం చివరి ఏడాది కోర్సులు చదువుతున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎంపిక: క్యాట్-2023లో స్కోరు తప్పనిసరి. జనరల్, ఈడబ్ల్యూఎస్‌లు 90, ఓబీసీలు 81, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులైతే 60 పర్సంటైల్ ఉండాలి. ఈ స్కోరుతోపాటు అకడమిక్ ప్రతిభ, ఇతర అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటారు. షార్ట్‌లిస్టు చేసిన అభ్యర్థులకు పర్సనల్ ఇంటర్వ్యూలు ఉంటాయి. తుది ఎంపికలో అప్లికేషన్ రాటింగ్ 20, క్యాట్ స్కోరు 40, ఇంటర్వ్యూకు 40 శాతం వెయిటేజీ ఉంటుంది. ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు మార్చిలో నిర్వహిస్తారు. ఫలితాలు మేలో వెలువడతాయి. రెండేళ్ల ఎంబీఏ కోర్సు రెసిడెన్షియల్ విధానంలో కొనసాగుతుంది. ఐఐటీ ఖరగ్‌పూర్ ప్రాంగణంలోని వినోద్ గుప్తా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఈ కోర్సు అందిస్తుంది. 4 సెమిస్టర్లు ఉంటాయి. కోర్సు ఫీజు మొత్తం సుమారు రూ.13 లక్షలు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు ట్యూషన్ ఫీజు మినహాయిస్తారు. 2024-25 విద్యా సంవత్సరానికి 200 సీట్లు కేటాయించారు.

ఇక్కడ ఎంబీఏ విద్యార్థులకు బహుళజాతి సంస్థలు రూ. 1.5 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు స్టైపెండ్ అందిస్తున్నాయి. వీరు సగటున రూ.18 లక్షల వార్షిక వేతనం, గరిష్ఠంగా రూ.32 లక్షలు పొందారు. వీరిని ఎక్కువగా బహుళజాతి, ఐటీ, సాంకేతిక సేవలు అందించే సంస్థలు నియమించుకుంటున్నాయి.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఫిబ్రవరి 5
ఇంటర్వ్యూలు: మార్చిలో.
ఫలితాల ప్రకటన: మే నెలలో.
వెబ్‌సైట్: www.iitkgp.ac.in/mhrm

మధ్యలో ఆగిన కోర్సు.. కొనసాగించవచ్చా?

బీపీటీ ఫస్ట్ ఇయర్ చదువుతూ.. కొన్ని కారణాల వల్ల మధ్యలోనే ఆపేశాను. ఇప్పుడు అదే కోర్సును వేరే కాలేజీలో చేరి కొనసాగించవచ్చా?

– ఎల్.సంతోష్

■ ఫిజియోథెరపీ ప్రోగ్రాంలో ఎప్పుడు చేరారు? హాజరు శాతం ఎంత ఉంది? మొదటి సెమిస్టర్ పరీక్షలు రాశారా? రాస్తే ఎన్నింటిలో ఉత్తీర్ణత సాధించారు? రెండో సెమిస్టర్ కు ప్రమోట్ అయ్యారా? ఏ కారణంతో కోర్సును వదిలివేయాల్సి వచ్చింది? ఇలాంటి సమాచారం లేకుండా మీ ప్రశ్నకు సమాధానం చెప్పడం కష్టం. సాధారణంగా, ఏదైనా రెగ్యులర్ డిగ్రీ మధ్యలో వదిలేస్తే, తగిన కారణాలు చూపించి అదే కళాశాలలో రీ అడ్మిషన్ తీసుకోవాలి. ఆ తరువాత అదే యూనివర్సిటీ పరిధిలో, మీరు చేరాలనుకొంటున్న కాలేజీలో ఏవైనా సీట్లు ఖాళీగా ఉన్నాయా అనేది తెలుసుకోవాలి. మీరు ప్రస్తుతం చదువుతున్న కళాశాల, చదవబోయే కళాశాల ప్రిన్సిపల్‌లు ఇద్దరూ అనుమతిస్తే, సంబంధిత యూనివర్సిటీ నియమాలకు లోబడి మిమ్మల్ని బదిలీ చేసే విషయంలో యూనివర్సిటీ తుది నిర్ణయం తీసుకుంటుంది. ముందుగా మీరు మీ యూనివర్సిటీకి వెళ్లి సంబంధిత అధికారులను సంప్రదించి సందేహాలన్నింటినీ నివృత్తి చేసుకోండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

స్టరింగ్ మైండ్స్

1. ఇంటర్నేషనల్ బిజినెస్ డెవలప్‌మెంట్

స్టైపెండ్: నెలకు రూ.1,000-3,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: ఈమెయిల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఫేస్‌బుక్ మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/98bafc

2. యూఐ/యూఎక్స్ డిజైన్

స్టైపెండ్: నెలకు రూ.15,000-30,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: అడోబ్ ఎక్స్‌డీ, ఫిగ్మా, స్కెచ్, యూఐ అండ్ యూఎక్స్ డిజైన్, యూజర్ ఇంటర్‌ఫేస్ డెవలప్‌మెంట్, వైర్‌ఫ్రేమింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/f095ea

3. సోషల్ మీడియా మార్కెటింగ్

స్టైపెండ్: నెలకు రూ.5,000-12,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/e4280d

4. హ్యూమన్ రిసోర్సెస్

స్టైపెండ్: నెలకు రూ.1,000-3,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/200a6f

బ్రాండ్ మేనేజ్‌మెంట్

సంస్థ: గ్లోబల్ ట్రెండ్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: బ్రాండ్ స్ట్రాటజీ మేనేజ్‌మెంట్, కన్‌స్యూమర్ మార్కెట్ రిసెర్చ్, ఇన్నోవేటివ్ కస్టమర్ ఎక్స్‌పీరియన్స్, కమ్యూనికేషన్ అండ్ లీడర్‌షిప్
☛ internshala.com/i/399e2b

ఇన్‌స్టాగ్రామ్ మేనేజ్‌మెంట్

సంస్థ: అభిరాజ్ పాల్
స్టైపెండ్: నెలకు రూ.1,000-3,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: కేన్వా, ఇన్‌స్టాగ్రామ్ మార్కెటింగ్, వీడియో ఎడిటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/c487f2

కంటెంట్ క్రియేషన్

సంస్థ: ఏబుల్ జాబ్స్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: యాక్టింగ్ ఆడిషన్, కంటెంట్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఫొటోగ్రఫీ, వీడియో మేకింగ్
☛ internshala.com/i/2dbda9

టూర్ ప్లానింగ్

సంస్థ: ఇండియా ట్రోటర్
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: ఇంగ్లిష్ రాయడంలో
☛ internshala.com/i/01d8e7

హ్యాపీమైండ్

1. కస్టమర్ సపోర్ట్

స్టైపెండ్: నెలకు రూ.3,000-5,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
☛ internshala.com/i/2bc35c

2. బీ2సీ సేల్స్

స్టైపెండ్: నెలకు రూ.1,000-2,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: లీడ్ జనరేషన్, ప్రాస్పెక్ట్ ఎంగేజ్‌మెంట్, టాస్క్ మేనేజ్‌మెంట్
☛ internshala.com/i/959a70

3. సైకాలజీ (గ్రోత్)

స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: మెంటల్ హెల్త్ సపోర్ట్, పేషెంట్ నీడ్స్ అసెస్‌మెంట్, హ్యూమన్ బిహేవియర్ అనాలిసిస్, కేస్ హిస్టరీ డెవలప్‌మెంట్ నైపుణ్యాలు
☛ internshala.com/i/5e41c3

బిజినెస్ స్ట్రాటజీ

సంస్థ: ర్యాలీ పోర్టల్ ఎల్ఎల్‌సీ
స్టైపెండ్: నెలకు రూ.10,000-25,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-పవర్ పాయింట్, రిసెర్చ్ అండ్ అనలిటిక్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/9fee63

మార్కెట్ రిసెర్చ్/ కంటెంట్ క్రియేషన్

సంస్థ: బౌ బౌ పెట్ సర్వీసెస్
స్టైపెండ్: నెలకు రూ.7,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: కంటెంట్ రైటింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఆఫీస్, రిసెర్చ్ అండ్ అనలిటిక్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/b12739

లీడర్‌షిప్ అండ్ కోచింగ్-సేల్స్ అకాడమీ

సంస్థ: యాంట్‌వాక్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: కంటెంట్ రైటింగ్, సబ్జెక్ట్ మేటర్ ఎక్స్‌పర్ట్ నైపుణ్యాలు
☛ internshala.com/i/6fb527

కంటెంట్ రైటింగ్

సంస్థ: రిక్రూట్ సీఆర్ఎం
స్టైపెండ్: నెలకు రూ.7,500
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: బ్లాగింగ్, క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/6b03a3

కంటెంట్ డెవలప్‌మెంట్

సంస్థ: డేటావిన్‌సి ప్రైవేట్ లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 6
అర్హతలు: బిజినెస్ అనాలిసిస్, సీ++ ప్రోగ్రామింగ్, సీ ప్రోగ్రామింగ్, సీఎస్ఎస్, డేటా అనలిటిక్స్, హెచ్‌టీఎంఎల్ అండ్ సీఎస్ఎస్, జావాస్క్రిప్ట్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/e673a2

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

ఫోర్త్ పారడైమ్ ఇన్‌స్టిట్యూట్‌లో టెక్నికల్ పోస్టులు

సీఎస్ఐఆర్ - ఫోర్త్ పారడైమ్ ఇన్‌స్టిట్యూట్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

● టెక్నికల్ అసిస్టెంట్: 15 ● టెక్నిషియన్-I: 01 ● డ్రైవర్: 01

అర్హత: పోస్టును అనుసరించి పది, ఇంటర్, డిప్లొమా, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్‌తో పాటు 2 ఏళ్ల ఎలక్ట్రికల్ సంబంధ పని అనుభవం. **వయసు:** 28 - 33 ఏళ్లు మించరాదు. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 29-02-2024
వెబ్‌సైట్: https://csir4pi.res.in/

వాక్‌ఇన్

చెన్నైలో ప్రాజెక్టు సైంటిస్ట్ ఉద్యోగాలు

నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రిసెర్చ్, చెన్నై - తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

● ప్రాజెక్టు సైంటిస్ట్ -I (మెరైన్ బయాలజీ): 01
● ప్రాజెక్టు సైంటిస్ట్ -I (రిమోట్ సెన్సింగ్ జీఐఎస్): 01
● ప్రాజెక్టు సైంటిస్ట్ -I (డేటా బేస్): 01

అర్హతలు: మాస్టర్ డిగ్రీ. **వేతనం:** నెలకు రూ.56,000
వయసు: 40 సంవత్సరాలు **ఇంటర్వ్యూ తేదీ:** 08-02-2024
ప్రదేశం: ఎన్‌సీసీఆర్, ఎన్ఐఓటీ క్యాంపస్, 2వ ఫ్లోర్, వెలచెర్రి - తంబరం మెయిన్ రోడ్, పల్లికరనై, చెన్నై-600100.
వెబ్‌సైట్: https://www.nccr.gov.in/

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి ఉద్యోగార్థులకూ, విద్యార్థులకూ ఎన్నో సందేహాలూ, ప్రశ్నలూ సహజం. వాటిని పోస్ట్ ద్వారా కానీ ఈ-మెయిల్ ద్వారా కానీ మాకు పంపండి. నిపుణులు Q&A కాలమ్‌లో సమాధానాలు ఇస్తారు.

మా చిరునామా: చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512 ఈ-మెయిల్: edc@eenadu.in

చదువు